అందరికి సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-మందస : అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష పథకాన్ని పెట్టారని మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం మండలం చీపి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఏ ఒక్కరు పౌర సేవలు, సంక్షేమ పథకాలు రాక ఇబ్బందులు పడకూడదని ఈ రోజు ఇక్కడ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి మీ సమస్యలకు ఇక్కడే తక్షణమే పరిష్కారం చూపించడం జరుగుతుందని అన్నారు. చీపి పంచాయతీలో రెవిన్యూ శాఖకు సంబంధించి రెండు, రేషన్‌కార్డు సమస్యలు 5, మిగిలిన సమస్యలు ఈ రోజు సాయంత్రంలోగా అధికారులతో చర్చించి పరిష్కారిస్తామన్నారు. అలాగే నూతన లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, వైఎస్ఆర్ మండల అధ్యక్షులు అగ్గున సూర్యారావు, వైస్ ఎంపిపిలు కొర్నాన ఆదినారాయణ, కోపరేటివ్ చైర్మన్ సొర్ర ఢిల్లీరావు, హర్టికల్చర్ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మణ్, సచివాలయం కన్వీనర్లు చింతాడ గణపతి, తహశీల్దార్ పాపారావు, ఎంపిడివో తిరుమలరావులు పాల్గొన్నారు.

జీడి మద్దతు ధరపై మంత్రి మౌనం వీడాలి

విశాలాంధ్ర-పలాస: జీడి మద్దతు ధరపై రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మౌనం వీడి ఎందుకు మాట్లాడడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు అన్నారు. కాశీబుగ్గ సిపిఎం కార్యాలయంలో శనివారం సిపిఎం నాయకులు ఎస్.గణపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీడికి మద్దతు ధర లేక రైతులు తీవ్ర దోపిడికి గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జీడి రైతులు పక్షాన ఉంటుందా.. దళారీల పక్షం ఉంటుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుంచి విక్రయం వరకు అన్ని ఆర్బికేల ద్వారా జరుగుతాయని ప్రకటనలు గుప్పిస్తున్నారని మరి జీడిని ఎందుకు ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. జీడి పప్పుకు ప్రతి ఏడాది ధర పెరుగుతుంటే జీడి పిక్కలకు మాత్రం ఏడాది ఏడాదికి గణనీయంగా తగ్గిపోతున్న ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి జీడి రైతుల సమస్యలు పట్టవాని ప్రశ్నించారు. 80కేజీల బస్తాకు 16వేల రూపాయలు చెల్లించి ఆర్బికేల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో కృష్ణారావు, జె.భాగ్యలక్ష్మీ, ఎన్.ఢిల్లీశ్వరిలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్‌పై విచారణ

విశాలాంధ్ర-పాతపట్నం : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాజి ప్రిన్సిపల్ మధుసూదన వర్మపై శుక్రవారం విచారణ జరిగింది. కళాశాలలో పనిచేసిన అటెండరు కె.రాజు ప్రిన్సిపాల్ వర్మ పై ఆరోపణలు చేస్తూ. గతంలో సీఎంవోకు ఫిర్యాదు చేశారు. ప్రిన్సిపాల్ ఆర్థిక పరమైన తప్పిదాలకు పాల్పడ్డారని, అధికారులకు, బాధిత సిబ్బంది వినతి పత్రం అందించారు. దాని విధి నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై సీఎంవో దృష్టికి తీసుకె ళ్లారు. దీనిపై 2021లో రాజమహేంద్రవరం ఆర్.జె.డి. పాతపట్నం కళాశాలకు వచ్చి ఫిర్యాదు దారులతో పాటు ప్రిన్సిపాల్‌ను విచారించి మెమోను జారీ చేశారు. తాజాగా శుక్రవారం రావులపాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్, కృష్ణ, ఏవో రాజు స్థానిక కళాశాలలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులు కె. రాజు, రాము, మల్లమ్మ లతో పాటు మధుసూదన వర్మ నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

ఘనంగా కె.వి.బి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక కరూర్ వైశ్యా బ్యాంక్‌లో బ్యాంక్ ఆవిర్భావ దినోత్సవాన్ని మేనేజర్ రాజ్ కమల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వినియోగదారుల సేవలో 107 వసంతాలు తమ బ్యాంక్ పూర్తి చేసుకుని కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టిందని, ఖాతాదారులకు ఎటువంటి అవాంతరాలు లేని సేవలను తమ బ్యాంక్ ద్వారా అందివ్వడంతో పాటు తక్కువ వడ్డీ రేట్లకే వ్యవసాయ, వ్యాపార ఋణాలు, సీనియర్ సిటిజన్స్‌కు పొదుపు సేవలు నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈ సందర్భంగా తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ కాంతారావు, సిబ్బంది శ్యామ్‌సుందర్, సందీప్‌లతో కలిసి బ్యాంకు వ్యవస్థాపకులు ఎం.ఏ. వెంకటరామ చెట్టియార్, అత్తి క్రిష్ణ చెట్టియార్‌ల చిత్ర పటాలకు పూల మాలలతో అలంకరించి, ఘనంగా నివాళులు అర్పించారు.

డెంగ్యూ జ్వరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పొందూరు : మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో గ్రామాలలో వ్యాప్తి చెందే జ్వరాల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు యస్. మల్లేశ్వరమ్మ, శివశంకర్లు అన్నారు. శనివారం పొందూరు మండలం కింతలి పీహెచ్సీ పరిధిలో డెంగ్యూ జ్వరాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ దోమలు ద్వారా వ్యాప్తి చెందే విష జ్వరాల్లో డెంగ్యూ ప్రమాదకరమైనదని అన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వరాలుపై సర్వే జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వ వాణీకుమారి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీషర్ పి. సురేష్ కుమార్, ఏవోలు మోహనరావు, నర్సింహులు, పీహెచ్ఎన్. సూర్యకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మఒడి పథకం విద్యార్థులకు వరం

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: అమ్మఒడి పథకం విద్యార్థులకు వరమని ఎం ఎల్ సి నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలం లోని సిలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి,నాడు-నేడు,వసతి దీవెన,విద్యా దీవెన,గోరుముద్ద వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థులు చదువులో రాణించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని బడికి పంపి చదివించాలన్నారు.నాడు-నేడు ద్వారా ప్రభుత్వం పాఠశాలను ఆధునీకరించడం వల్ల మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయన్నారు.వాటిని వినియోగించుకుని విద్యాభివృద్ధి సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, మండల కో ఆప్షన్ పాండవ చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరసాహు,ఏ ఎం సి వైస్ చైర్మన్ నీలయ్య,ఎంఈఓ ధనుంజయ మజ్జి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్,సర్పంచ్ ప్రతినిధి కడియాల బాబురావు, సహలాల వుట్టుగ సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధులు రవి, మురళి, పీఎం తిలక్, హెచ్ఎం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తకియా దర్గా స్వాధీనం... కొత్త కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో లాలాపేటలోని అతి పురాతనమైన యూసఫ్ షా తకియా దర్గా కమిటీని శనివారం స్థానిక ముస్లింలు నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా హెచ్.ఎం. అబ్దుల్లా, కార్యదర్శిగా మహ్మద్ ఇర్ఫాన్, ఉపాధ్యక్షునిగా అబ్దుల్ మస్తాన్, కోశాధికారిగా సర్ఫరాజ్‌ఖాన్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను వక్ఫ్‌బోర్డు సిబ్బంది సమక్షంలో ఎన్నుకున్నారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో దర్గా నిర్వాహణ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాలు తదితర బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని ముస్లిం పెద్దలు జోహర్ ఖాన్ వెల్లడించారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ సాధిక్, స్థానిక పట్టణ ఎస్సై కె. గోవిందరావు ఇతర సిబ్బంది సహకారంతో మత పెద్దలు మహ్మద్ ఆలీ, జోహర్‌ఖాన్‌ల సమక్షంలో దర్గా తెరిచి అక్కడి విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే పాద ముద్రికలు, మక్కా వస్త్రాలు, బాబా కమండలం, ఇతర వస్తువులను కొత్త కమిటీ అధ్యక్షునికి అప్పగించి సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. దర్గాలోని లాకర్‌ను అందరి సమక్షంలో పగులగొట్టి విలువైన వస్తువుల ఉనికిని నిర్ధారించుకున్నారు.

సమస్యలులేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే వైసీపీ ధ్యేయం

310 ధృవీకరణ పత్రాలు పంపిణీ
రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుందని, ప్రజల తమ సమస్యలతో కార్యాలయం చుట్టూ తిరగకుండా అక్కడికక్కడే పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష పథకం ప్రవేశ పెట్టారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం మండలంలో రంగోయిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, వివిధ కారణాల వల్ల ఎవరికైనా పథకాలు అందకపోతే జగనన్న సురక్ష పథకంలో భాగంగా సచివాలయాల వద్ద పరిష్కరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్రజలకు ధరఖాస్తులు చేసుకున్న 310 వివిధ రకాల ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష నియోజకవర్గం ప్రత్యేకాధికారి విద్యాసాగర్, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, తహశీల్దార్ ఎల్.మధు సూధనరావు, ఎంపిడివో ఎన్.రమేష్‌నాయుదు, పశుసంవర్ధక శాఖ ఎ.డి పోతనపల్లి చంద్రశేఖర్, పంచాయితీ విస్తరణాధికారి మెట్ట వైకుంతరావు, వ్యవసాయ శాఖ ఎ.ఓ పోలారావు, సర్పంచ్ గేదెల లక్ష్మీ సూర్య, సర్పంచ్‌లు తామాడ మధన్, సైని దేశయ్య, వైసీపీ నాయకులు సొర్ర తిరుపతిరావులు పాల్గొన్నారు. అలాగే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డులో 19వ వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి గోపి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

జేసిఎస్ ఇన్‌చార్జ్‌గా సూర్యం

విశాలాంధ్ర-పాతపట్నం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాతపట్నం మండలం జేసిఎస్ ఇన్‌చార్జ్‌గా ఏనుగుతల సూర్యంను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొన్ని సంవత్సరాలుగా కష్టపడి పని చేస్తున్న సూర్యం సేవలకు గుర్తింపు లభించిందని పలువురు అభినందనలు తెలిపారు. తనపై బాధ్యతలు పెరిగాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కష్టపడి పని చేస్తానని సూర్యం తెలిపారు. జేసిఎస్ ఇన్‌చార్జ్‌గా నాపేరు ఎమ్మెల్యే రెడ్డిశాంతి ప్రతిపాదన మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే రెడ్డిశాంతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జగనన్న సురక్ష... ప్రజలకు రక్ష

- అర్హులు సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందివ్వడం కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరింత శ్రద్ధ తీసుకుంటు న్నారని, దీనికోసం జగనన్న సురక్ష ప్రజ లందరికీ రక్షా అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం తొగరాం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వంలోన లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని,ఆ ఫలాలు అందరికీ అందేటట్లు మరోసారి ప్రజల ముందుకు అధికారులను, పాల కులను వెళ్ళమంటున్నారని తెలిపారు. దీని వలన నిరక్షరాస్యులు సైతం ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉంటుందని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇవ్వాలన్నదే జగన్ సర్కార్ ధ్యేయమని పేర్కొన్నారు. మండలంలో రోజుకు రెండు గ్రూపులు జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తారని తెలిపారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో ఒక గ్రూపు, ఎంపీడీవో ఆధ్వర్యంలో మరొక గ్రూపు పనిచేస్తుందని అందరినీ కోఆర్డినేట్ చేసేలా, స్థానిక శాసనసభ్యునిగా తన బాధ్యత అన్నారు. గతంలో పథకాలు రాలేదని నిరాశ పడిన వారికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మార్గదర్శకాలను సచివాలయాల కన్వీనర్లుకు వాలంటీర్లుకు, గృహ సారదులకు వివరించారు. జూలై 1 నుంచి మండల స్థాయి అధికారులు రెండు సచివాలయాలకు వచ్చి, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు వచ్చిన అర్జీలను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పది రకాల సేవలను వెంటనే అందిస్తున్నారని, కేటాయించిన సమయంలో వాలంటీర్ ద్వారా టోకెన్లను పంపిణీ చేసి గ్రామంలో క్యాంపు నిర్వహించి, తక్షణమే అధికారులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియమించుకున్న గృహసారధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి గడపగడపకు వచ్చి గుర్తించే ప్రక్రియ కొనసాగనుందన్నారు. 100 శాతం ప్రజలను సంతృప్తి పరచాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ నేరుగా వచ్చి సర్టిఫికెట్లు ఇంటికే ఇవ్వడం అనేది భారతదేశ చరిత్రలో ఒక ఏపీలోనే ఇలా జరుగుతుందని చెప్పారు. జగనన్న సురక్ష అనే కార్యక్రమం చాలా గొప్పదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, కొత్తవలస సర్పంచ్ మెట్ట ఆనంద రావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుంటే కుటుంబాలతో నిరాహార దీక్ష : ఆదివాసీల ఆందోళన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం బొప్పడం పంచాయతీ పరిధిలో అమృత లింగానగరం గ్రామపరిధి జగనన్న కాలనీ వద్ద వంశధార నాగావళి అనుసంధాన కాలువ పనులు సుమారు 200 మీటర్ల గత ఆరు సంవత్సరాలుగా ఆగిపోయాయి. అందుకు కారణం కొందరు రైతులు భూములకు పరిహారం చాలుదంటూ కోర్టుకు వెళ్ల డం వల్ల పనులు ఆగిపోయాయి. అదే ప్రాంతంలో సరుబుజ్జి నుంచి జాంబాడ, మురగడ, బూచేంద్రి మీదుగా కడగండి పోవుటకు 40 అడుగుల వెడల్పుతో ప్రధాని రహదారి ఉంది. ఈ రహదారి వలన బొప్పడం, అమృత లింగా నగరం గ్రామాలకు చెందిన సుమారు 500 ఎకరాల వ్యవసాయ సేద్య భూములు కొండకు అనుకొని ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం వచ్చి పనులను పరిశీలించారు. తెలుసుకున్న స్థానికులు బ్రిడ్జి నిర్మాణం గురించి వివరణ అడగ్గా ఎటువంటి బ్రిడ్జ్ సాంక్షన్ చేయలేదని తెలియ జేశారు. ఈ క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ కడతారని ఇంతవరకు స్థానిక ప్రజలు అనుకున్నారు. ఇప్పుడు ఒక్కసారిగా అధికారులు లేదని చెప్పడంతో వారిలో ఆందోళన మొదలైంది. సుమారు 200 పైగా గ్రామప్రజలు అక్కడకు చేరుకొని, బ్రిడ్జి లేకపోతే పనులు జరగనివ్వమని అడ్డుకున్నారు. దీంతో అక్కడే ఉన్న, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ తో వారికి మధ్యకొంత సంఘర్షణ జరిగింది. దీంతో వారు పనులు ఆపివేసి, ఈ విషయాన్ని ఫోన్లో ఉన్నత అధికారులకు తెలియపరిచారు. వారంతా అక్కడే కూర్చుని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నినాదాలు చేస్తూ సుమారు ఐదు గ్రామాలకు చెందినటువంటి ప్రజలు తీర్మానం చేసి సంతకాలతో కూడిన దరఖాస్తులను తయారు చేశారు. జాంపాడు రోడ్డు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా అధికారులు పనులు ముందుకు వెళితే అన్ని గ్రామాల ప్రజలు వచ్చి పనులు అడ్డుకుంటా మని, బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ఆదివాసుల జీవన మనుగడకు ఇబ్బంది కలుగుతుందని తెలియ జేశారు. మా అభ్యర్థన మన్నించి బ్రిడ్జి ని నిర్మించాలని, రోడ్డును తొలగించి గెడ్డను తవ్వితే వ్యవసాయ భూములకు, కొండల్లో ఉండేటువంటి పోడు వ్యవసాయం, పండ్ల, కూరగాయలు తదితవిధ ఆహార పదార్థాలు మార్కెట్‌కు తెచ్చుటకు మార్గం ఉండదని దీంతో మేమంతా నిరాశ్రయుల మవుతామని మా ఆవేదనను అధికారులు, అధికార పార్టీ నాయకులు గుర్తించి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో వారంతా వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బప్పడం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పేడాడ చిరంజీవి రావు, మాజీ సర్పంచ్ మామిడి రమణ, గ్రామ పెద్దలు పేడాడ రమణ, బిర్లంగి రమణ, మామిడి అప్పలనాయుడు, మామిడి ధర్మారావు, దానేటి కసవయ్య, గురుగుబెల్లి మల్లేశ్వరరావు, గురుగుబెల్లి చంద్రభూషణరావు, పేడాడ అన్నం నాయుడు, ఆరు గ్రామాల ప్రజలు

క్రీడాకారులకు జర్సీలు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రంలో గల కవిటి శ్రీచింతామణి క్రికెట్ క్లబ్ క్రీడాకారులకు ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో 20 జర్సీలు క్రీడాకారులకు అందజేశారు. ఈసందర్భంగా శనివారం మండల కేంద్రమైన కవిటి ఉషోదయ యువజన సంఘం భవనం వద్ద శ్రీ చింతామణి క్రికెట్ క్లబ్ వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షులు పాండవ శేఖర్, ఆరంగి మదు, పోల్లయి లక్ష్మణ్ మూర్తి, పులకల వెంకటరావు, జన్ని లోకనాథం, తెప్పాల మోహనరావు, చందన పాపారావు, పందిరి దశరధ, దున్న షణ్ముఖరావు, ఉషోదయ యువజన సంఘ సభ్యులు, చింతామణి క్రికెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

6న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గార: అగ్రిగోల్డ్ సమస్యల పై పోరాడేందుకు ఈనెల 6వ తారీఖున జరుగనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సనపల నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్‌లో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జయసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నెల 6వ తారీఖున జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశ నిర్వహణ గురించి చర్చించారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి పాలకులు ముందుకు రావడం లేదని, ఆరు మాసాల్లో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన వారు, నాలుగేళ్లయినా, నేటికీ న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. రూ.20 వేలు డిపాజిట్ చేసిన కస్టమర్లు మూడున్నర లక్షల మంది, మరో ఆరున్నర లక్షలమంది రూ.20వేలకు పైగా డిపాజిట్ దారులు, తమ కష్టబడి దాచుకున్న డబ్బులు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్నారన్నారు. 2021 జులై 29న ఐదుగురు అధికారులతో ప్రభుత్వం కమిటీ వేసిందని, అయిన బాధితుల సమస్యలు పరిష్కరం కాలేదన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయవలసిన ఆవశ్యకత నేడు ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలన్న రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం నగరంలోని స్థానిక రామలక్ష్మణ కూడలిలో ఉన్న ఎస్వీడీ కన్వెన్షన్ హాల్లో ఈనెల 6వ తారీఖు గురువారం రోజున ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని, దీనికి అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు వివి నాయుడు, తిరుపతి రావు చంద్రశేఖర రావులతో పాటు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆరేల్లమ్మ, గోవిందరావు, జిల్లా కార్యదర్శి గంగు శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను జేసీ పరిశీలన

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం పారపురం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నవీన్ పరిశీలించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలను పొందిన వారితో జేసీ మాట్లాడారు అధికారులు నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎలాంటి విమర్శలకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు జేసీ నవీన్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంచాల రత్నాలమ్మ, జెడ్పిటీసి కామక భాగ్యవతి, పిఎసీఎస్ చైర్మన్ చింతాడా సూర్యా నారాయణ జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు ఎల్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-జలుమూరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారంటీ బస్సుయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. జలుమూరు మండలం శ్రీముఖలింగంలో శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డి గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

వెలమలను బీసీ-ఏలోకి మార్చాలని డిమాండ్

విశాలాంధ్ర-అరసవల్లి : 'వెలమ'లంతా వ్యవసాయ, వలస కూలీల ఆధారిత కుటుంబాలు అని ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు అన్నారు. ఈ మేరకు శ్రీకాకుళం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతికి చెందిన వెలమలకు రిజర్వేషన్స్ లేకపోతే ఫలాలు అందుకోలేమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెలమలను బిసి.ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. లేదా వెలమలను మోస్ట్ బ్యాక్వర్డ్ క్లస్ (ఎంబీసీ) లోకి అయినా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వెలమలకు 'వెలమ నేస్తం' ఏర్పాటు చేయాలన్నారు. వెలమలను బీసీ.ఏలోకిగాని ఎంబీసీలోకి అని మార్చకపోతే దశలవారీగా పోరాటాలు చేస్తామని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. వెలమలంతా పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు.

అదనంగా రెండు డయాలసిస్ యూనిట్లు ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో (సిహెచ్ సి) అదనంగా రెండు డయాలసిస్ యూనిట్లను ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఇచ్చాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్‌ల చేతులమీదుగా ప్రారంభించారు. అలాగే నూతనంగా మంజూరు కాబడిన 100 కెవి ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్నును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేస్వర రెడ్డి, మండల ఎంపీపీ ప్రతినిది కడియాల ప్రకాష్, సర్పంచ్ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, స్వచ్ఛభారత్ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణ రౌలో, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజ్ సాహు, బెందాళం జయప్రకాష్, వైయస్ రమణ, భర్ల నాగ భూషణం, సిహెచ్ వైద్యులు పి.రామ్ కో, పి సతీష్, మండల పార్టీ కన్వీనర్లు, మండల వైస్ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతు సంఘాలకు ప్రభుత్వ ప్రాధాన్యం

ఏపీఎం కూర్మా రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస మహిళా రైతు సంఘాలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాల నుంచి పంటవిక్రయం వరకు అన్ని విషయాలలో ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మునగవలస పంచాయతీ, దన్నానపేట గ్రామంలో గల మహిళా రైతులతో మాట్లాడారు. సొంత పొలం ఉన్న వారితో పాటు, కౌలు రైతులు కూడా ఈ సంఘాలలో సభ్యులుగా చేరవచ్చు అన్నారు. రైతు ఉత్పత్తిదారులందరకు సేద్యం కోసం కావలసిన పెట్టుబడి రుణాలను ఈ సంఘాల ద్వారా బ్యాంకులు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.పి.జి.ల కోఆర్డినేటర్ రామప్పుడు, వివోఏ రమణమ్మతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.

అర్హత ఉంటే సంక్షేమ పథకాలు మంజూరు



విశాలాంధ్ర-జలుమూరు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగి ఉంటే సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని జలుమూరు ఎంపీడీవో ఎల్.వి అప్పారావు అన్నారు. జలుమూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలస్థాయి అధికారులతో సమావేశమయ్యారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై అందరూ దృష్టి సారించాలని సూచించారు. స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు.

సర్కార్ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయండి

జిల్లా పౌరసరఫరాల అధికారి డి. వెంకటరమణ

విశాలాంధ్ర-పొందూరు : ప్రభుత్వం నిర్దేశించిన ఏపీ సీఐ లక్ష్యాన్ని మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి డి. వెంకటరణ ఆదేశించారు. మండలంలో శనివారం పలు రైస్ మిల్లులను తనిఖీ చేస్తారు. జూన్ 30 లోగా లక్ష్యాలను పూర్తి చేయాల నీ జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశించడం జరిగిందని పూర్తికాని మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈయనతో పాటు డీటీ వెంకటేశ్వరు. ఆర్ రాధ. వీఆర్ ఓ రేవతిరావు తదితరులు ఉన్నారు.

పునర్జన్మ కారకులు వైద్యులు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : 24 గంటల పాటు సేవలందించి మనుషుల ప్రాణాలు కాపాడి పునర్జన్మ ప్రసాదించే వారు వైద్యులని పలాస ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు భవానీ శంకర్ అన్నారు. పలాస ప్రభుత్వాసు పత్రిలో శనివారం డాక్టర్సు డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆసుపత్రిలో పని చేస్తున్న వైద్యులకు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మేఘన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ పేదలకు వైద్యసేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యులు చిన్నంనాయుడు, కూర్మారావు, ఆశ్వీని, రఘురామ్, గీతారాణి, కిరణ్, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగంలో చేరిన 18 రోజులకే రిటైర్మెంట్

విశాలాంధ్ర-జలుమూరు : 18 రోజుల క్రిందటే ఉద్యోగంలో చేరి నేడు పదవి విరమణ చేసిన ఘటన సారవకోట మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సారవకోట మండలం కిన్నెర వాడ గ్రామానికి చెందిన తర్ర క్రిష్ణ మూర్తి 1998 డీఎస్సీలో పోస్టింగ్ ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా ఈనెల 12వ తేదీన చీడిపూడి పాఠశాలలో పదవి బాధ్యతలు చేపట్టారు. అయితే నేటితో 62 సంవత్సరాలు పూర్తి కావడంతో పదవీవిరమణ చేయవలసి వచ్చింది.

ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర-పొందూరు: మండలం కింతలి, తాడివలస పీహెచ్సీల్లో డాక్టర్స్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆయా కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులకు సిబ్బంది అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారులు యస్.మల్లేశ్వరమ్మ, పి.శివశంకర్, సాగరిక, రమేష్‌నాయుడు, సీహెచ్ ఎస్.వాణీ కుమారి, ఈవోలు పి.మోహనరావు, యం.నర్సింహులు, పీహెచ్ఎన్ సూర్యకుమారి, సూపర్వైజర్ మణిప్రసాద్, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్‌కు ఫోటో ఫేర్ ఎక్స్‌పోకు ఆహ్వానం

విశాలాంధ్ర-కవిటి : ఈనెల 8,9 తేదీలలో శ్రీకాకుళం వేదికగా ఫోటోఫేర్ ఎక్స్‌పోను నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ఎక్స్‌పోలకు శ్రీకాకుళం జిల్లా యూనియన్, ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో మేనేజర్, ఆర్గనైజర్లు ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ కు ఆహ్వానం పలికినట్లు ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రఫీ అసోసియేషన్ సెక్రెటరీ దూగాన శ్యాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం శ్రీకాకుళం జిల్లా యూనియన్, ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో మేనేజర్, ఆర్గనైజర్లు కవిటి చేరుకొని ఆహ్వానం పలికినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు గౌరీ శంకర్, రవి, భాస్కర్, జగన్నాథం, మురళి, హర్ష తదితరు పాల్గొన్నారు.

జగనే మళ్ళీ రావాలి

వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆధారాలతో ప్రజల్లోకి తీసుకుని వెళ్తామని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల స్థానిక జగనన్న ప్రజా సేవా కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా జగన్ ప్రభుత్వం పై చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టడానికి వ్యవసాయం, విద్య, వైద్యం, మౌళిక వసతులు, మహిళా సాధికారత మొదలైన రంగాల్లో ఈ నాలుగు సంవత్స రాలలో జరిగిన అభివృద్ధిని ఒక్కో రంగాన్ని విశ్లేషణాత్మకంగా వివరిస్తూ ప్రజల్లోకి తీసుకు వెళ్తామన్నారు. వ్యవసాయ రంగం గురించి వివరిస్తూ రాష్ట్రంలో గల 5 కోట్ల 30లక్షల ప్రజానీకంలో సుమారు 41 శాతం ప్రజలు వ్యవసాయ రంగం ద్వారా ఉపాధి పొందు తున్నారని, అటువంటి రంగాన్ని 2014-17 మధ్యకాలంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని, రైతు రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి 29 లక్షల మంది రైతులకు చంద్రబాబు మోసం చేశారని, వ్యవసాయ రంగాన్ని అధః పాతాలానికి తొక్కి దేశంలో మన రాష్ట్రాన్ని -6.5% ప్రతికూల వృద్ధి రేటు తో 27 వ స్థానానికి దిగజార్చారని రవికుమార్ ఎద్దేవా చేశారు. అటువంటి సందర్భంలో అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్ రెడ్డి, రైతు భరోసా పథకం ద్వారా 58 లక్షల 30 వేల మంది రైతులకు 27 వేల కోట్ల రూపాయిలను పెట్టుబడి సాయం క్రింద అందించారని, 45 లక్షల మంది రైతులకు ఉచిత పంట భీమా సదుపాయం కల్పించారని, 74 లక్షల మంది రైతులకు 9 వేల కోట్ల రూపాయిల వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి అలాగే రైతులందరికీ ఉచితంగా పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా అందించారని రవికుమార్ వివరించారు. రైతులకు అందించిన ఈ సాయం వలన లక్షల కోట్ల రూపాయిల వ్యవసాయ ఉత్పత్తి సాధించి, వ్యవసాయ రంగ అభివృద్ధిలో 8.5శాతం వృద్ధి రేటును సాధించి, వ్యవసాయ అభివృద్ధి రంగంలో మన రాష్ట్రాన్ని దేశంలో 6వ స్థానానికి తీసుకొని వచ్చారు. భారత దేశ సుపరిపాలన సూచిక వ్యవసాయ పద్ధతుల్లో ఆంధ్రప్రదేశను మొదటి స్థానంలో జగన్ మోహన్ రెడ్డి నిలిపారని చింతాడ రవికుమార్ అన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు పాలనకు వ్యవసాయాన్ని పండుగలా మార్చిన జగనన్న పాలనను బేరీజు వేసుకుని ప్రజలందరూ జగనన్నకు మద్దతు తెలపాలని రవికుమార్ కోరారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు : పేరాడ తిలక్

విశాలాంధ్ర-నందిగాం : జగనన్న సురక్షపాతకంతో గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందజేస్తున్నామని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ శనివారం అన్నారు. నందిగాం మండలం హరిదాస్ పురం లో సర్పంచ్ కణితి ధనలక్ష్మి నారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తిలక్ మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా అర్హులు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే సురక్ష కార్యక్రమంలో వాళ్ళందరికీ గుర్తించి సంక్షేమ పథకాలు అందజేస్తామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ధృవపత్రాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని తిలక్ తెలిపారు. పలాస ఆర్డిఓ సీతారామమూర్తి మాట్లాడారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించిందని ప్రజలంతా అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వల్ల దేశంలోనే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసుకున్న 156 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, ఎంపీడీవో శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి మురళి కృష్ణ, జెసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

దోమలు నివారించుట ద్వారా వ్యాధిని అరికట్టవచ్చు

జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: డెంగ్యూ వ్యాధి నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని డి.ఎం.అండ్.హెచ్ఓ బి.మీనాక్షి అన్నారు. జూలై 1 నుండి 31 వరకు డెంగ్యూవ్యాధి నివారణ మాసోత్సవాలు సంధర్భంగా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఆరోగ్య, మున్సిపల్, సచివాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి డి.ఎం.అండ్.హెచ్ఓ బి.మీనాక్షి జండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా డి.ఎం.అండ్.హెచ్ఓ బి.మీనాక్షి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి సోకిన దోమ కుట్టుట వలన డెంగ్యూ జ్వరం వస్తుందని, వ్యాధి సోకిన మొదటి వారంలో, డెంగ్యూ వైరస్ సోకిన వ్యక్తి రక్తంలో కనిపిస్తుందని, దోమ సోకిన వ్యక్తిని కుడితే, వ్యాధి దోమకు సోకుతుందని, వ్యాధి సోకిన దోమ కాటు ద్వారా ఇతర వ్యక్తులకు వైరస్ వ్యాప్తి చెందుతుందన్నారు. దోమలు నివారించుట ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలన్నారు. డెంగ్యూ జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా దోమలు నివారణ చేసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని కోరారు. ఇంటిలో వాడని పాత్రలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, పూల కుండీలు, ఫ్రిజ్‌లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ డెంగ్యూ వైరస్ను వ్యాపింపజేసే దోమలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుడతాయని తెలిపారు. ఈ రకమైన దోమలు చికెన్‌గున్యా వైరస్లను కూడా వ్యాప్తి చేస్తాయని, ఈ వ్యాధులను నివారించడానికి ఉత్తమ మార్గం దోమల కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడమేనని తెలిపారు. దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మీ ఇంటి లోపల, వెలుపల దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ప్రముఖ సంఘ సేవాకర్త మంత్రి వెంకటస్వామి, మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఎ.ఎన్.ఎం. మలేరియా నివారణ, సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేలు జరిగేంతవరకు సేవలందించాలి

ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామాలలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో భాగస్వామ్యం చేస్తూ మేలు జరిగేంతవరకు మనమంతా సమన్వయంతో కృషిచేసి సేవలందించాలని ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మెళియాపుట్టి మండలంలో పట్టుపురం గ్రామంలో మొదటగా శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో చక్కటి పరిపాలన కొనసాగుతుందన్నారు. గతంలో ఏదైనా ఓ ధ్రువపత్రం కావాల్సి వస్తే ఎంతో వ్యయప్రయాసలకి లోనై పరిస్థితి నుండి ఈరోజు అదే ధృవపత్రాలు కావాల్సి వస్తే గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ధ్రుపత్రాలు అందిస్తున్నారన్నారు. ఆ క్రమంలోనే ఇంకాస్త ముందుకు వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాలైన సేవలను అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరింత తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. తహసిల్దార్ సరోజిని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులై ఉండి కావలసిన వారికి ప్రభుత్వ నిర్దేశించిన 11 రకాల సేవలు అందించడం జరుగుతుందని తెలియజేస్తూనే, వచ్చే ఆరు నెలల కాలంలో మండలంలో రీసర్వే ప్రక్రియ పూర్తవుతుందని రీసర్వే ప్రక్రియలో జిల్లాలో మెళియాపుట్టి మండలం వెనుకబడి ఉందన్నారు. నెట్వర్క్ కవర్ కానీ 20 గ్రామాలకు ప్రభుత్వమే నేరుగా మాన్యువల్ ద్వారా సర్వే నిర్వహిస్తుందన్నారు. ఇంకా సర్వే కానీ గ్రామాలలో సకాలంలో సర్వే ప్రక్రియ జరిగేలా కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వారితో పాటుగా మండల ప్రత్యేకధికారి భవాని శంకర్, ఎంపీడీవో చంద్రకుమారి, జడ్పిటిసి సభ్యులు జి. ఎండయ్య, స్థానిక సర్పంచ్ ఎస్. లక్ష్మి, గంగరాజుపురం సర్పంచ్ గణపతి ప్రధానో, మండల విద్యాశాఖధికారి దేవేందర్ రావు, వ్యవసాయధికారి దానకర్ణుడు, డిప్యూటీ తహసిల్దార్ శంకర రావు, ఏపీఎం లలిత, ఏపీవో రవి, ఆర్ఐ వైకుంఠరావు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.... ప్రజలకు రక్ష

ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందివ్వడం కోసం ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి మరింత శ్రద్ధ తీసుకుంటున్నారని, దీని కోసం జగనన్న సురక్ష అనే కార్యక్రమం తీసుకువచ్చారని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోగల గంగరాం పంచాయతీలో ఆయన జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావుతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉండి ఏ కారణంతోనైనా సంక్షేమ పథకమైన అందకపోతే అలాంటి వారికి అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటిని జల్లెడపట్టనుందని తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికి జనన, మరణ, కల, రేషన్‌కార్డు, ఇన్‌కమ్, మొదలగు 11 రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందజేయటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మండల స్థాయి అధికారులైన ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్ ఒక టీంగా, తహసీల్దార్, ఈఓపీఆర్‌డీ ఒక టీంగా ఏర్పడి ఒక సచివాలయంలో ఒక టీం రోజంతా అక్కడే ఉండి ప్రజల సమస్యలు అక్కడనే పరిష్కరిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథం, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, సర్పంచ్ పేడాడ జోత్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌కు గ్యారెంటీపై టీడీపీ సమీక్ష

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం మహానాడులో అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగమైన ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి దేశం నేతలు సిద్దమవుతున్నారు. మండలం మాతల కలమట కేంపు కార్యాలయంలో శనివారం మండలం యూనిట్ 8 పరిధిలోగల గ్రామాల టీడీపీ శ్రేణులతో ఆపార్టీ నియోజికవర్గ ఇంఛార్జి మాజి ఎమ్మెల్యే కలమాట వేంకట రమణ సమావేశం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరించడానికి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కలమాట పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఓనిగడ్డ ఆధునీకరణ పనులకు సీఎం అంగీకారం

- జంగిల్స్‌ను పూర్తి స్థాయిలో తొలగించేందుకు చర్యలు
- ఇరు జిల్లాల కలెక్టర్లతో వెలగవాడ గ్రామంలో సభాపతి తమ్మినేని
- ఓనిగడ్డ రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించిన అధికార బృందం
- ఖరీఫ్ కు సాగునీరందించేలా చొరవ చూపాలని సభాపతి సూచన

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యమైన సాగునీటి వనరుల్లో ఓనిగడ్డ రిజర్వాయర్ దశాబ్దాల కాలంగా రైతులకు వర ప్రధాయునిగా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం ఆయన రిజర్వాయర్ ఉన్న పాలకొండ మండలం వెలగవాడ గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాటకర్ మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి పర్యటించారు. సహజ సిద్ధమైన కొండల నుండి వచ్చే నీటిని నిలువచేసేలా దశాబ్దాల క్రితం రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు. 0.3 టీఎంసీలు సామర్థ్యం గల నీటిని ఈ రిజ ర్వాయర్ లో నిల్వ చేసుకునే అవకాశం ఉండేదన్నారు. పాలకొండ మండలంలో 2000 ఎకరాలకు, బూర్జ మండలంలో 7,000 ఎకరాలకు సాగునీరు అందించి,రెండు మండలాల రైతులకు ఉపయుక్త కరంగా నిలుస్తుందన్నారు. 22 కిలోమీటర్ల పాటు నీటి ప్రవాహం ఉండేదన్నారు. పరివాహక భూము లు సాగుకు అనుకూలంగా నిలుస్తూ, రైతు లకు ప్రయోజనక నిలిచేదన్నారు. నీటి ప్రవాహం నుండి వచ్చే మట్టి రిజర్వాయర్లో కూరికిపోయి, నీటి నిలువ సామర్థ్యం తగ్గిం దన్నారు. దీనివలన కాలువలో నీటి ప్రవా హం తగ్గి,రైతులకు సాగుకు ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యం గా పరివాహక కాలువ ప్రాంతం జంగిల్స్ తో నిండిపోవడం, రైతులకు సాగునీరు అందే పరిస్థితులు గగనం అయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు జరుగుతున్న ఇబ్బందులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఓనిగడ్డ రిజర్వాయర్ వలన పరివాహక భూములు సస్యశ్యామలంగా ఉండేవన్న విషయాన్ని సీఎం కి వివరించినట్లు తెలిపారు. రిజర్వాయర్ లో మేట వేసిన ప్రాంతం నుంచి మట్టిని తొలగించేందుకు, కొత్త షటర్లు ఏర్పాటుకు, జంగిల్స్ తొలగించి, ఆధునికరించేందుకు నిధులు మంజూరు చేయాలని సీఎంను కోరినట్లు స్పీకర్ తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. అప్పట్లో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనల మేరకు 12 కోట్ల రూపాయలు విడుదలకు అంగీకారం తెలిపారన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరలో కార్యరూపం దాల్చనున్నాయన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సాగునీరు కల్పనకు, ఇరు జిల్లాల కలెక్టర్లు చొరవ తీసుకోవాలని తాను కోరినట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన ఇరు జిల్లాల కలెక్టర్లు ఓనిగడ్డ నిర్మిత ప్రాంతం, పరివాహక ప్రదేశానికి వచ్చినందుకు సభాపతి అభినందనలు తెలిపారు.

- శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాటకర్ మాట్లాడుతూ... ఇరు జిల్లాల్లో రెండు మండలాల రైతాంగానికి ఎంతో ప్రయోజనకరంగా నిలిచే ఓనిగడ్డ రిజర్వాయర్ ఆధునీకరుణ పనులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయి సహకరిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాటకర్ తెలిపారు. బూర్జ మండలంలో అత్యధికంగా 7000 ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. జంగిల్స్ తొలగించేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తామని తెలిపారు.జంగిల్స్ తొలగించి పూర్తిస్థాయి సాగునీరు అందేలా చర్యలకు ఉపక్రమించాలని ఇరిగేషన్ ఎస్ ఇ సుధాకర్ ను కోరారు.ఇందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.బూర్జ మండలంలో కాలువ శివారు ప్రాంతానికి సాగు నీరు అందేలా చర్యలు చేపడతానని తెలిపారు.

- పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా పాలకొండ మండలం వెలగాడ గ్రామంలో నిర్మితమై ఉన్న ఓనిగడ్డ రిజర్వాయర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. 0.3 టీఎంసీలు నిల్వ సామర్థ్యం ఉన్నప్పటికీ, రిజర్వాయర్ లోనే మేట వేసిన మట్టి కారణంగా నీటి నిల్వ సామర్థ్యం తగ్గింద న్నారు. మండలానికి సుమారు 2000 సాగునీరు అందించేందుకు చర్యలు చేప డతామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు తాత్కాలికంగా రిజర్వాయర్లో పేరుకు పోయి న మట్టిని తొలగించే చర్యలు వేగ వంతం చేస్తామన్నారు. ఇరిగేషన్ అధికారులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసి రైతాంగానికి సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. రిజర్వాయర్ ఉన్న ప్రాంతంలో గరిష్ట నీటి నిల్వల సామర్థ్యం పెంచేలా ఇరిగేషన్ అధి కారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎం ఎల్ సి పాలవలస విక్రంత్, ఎం ఎల్ ఎ విశ్వ సాయి కళావతి బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు జడ్పిటిసి బెజ్జపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు టిట్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు మరియు బూర్జ మండలం వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 732 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం

11 రకాలు ధ్రువపత్రాలు ఉచితంగా జారీ : కలెక్టర్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : శ్రీకాకుళం జిల్లాలో 732 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారని కలెక్టర్ శ్రీకేష్ బిలాటకర్ అన్నారు. దీని ద్వారా 11 రకాలు ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా సచివాలయంలో జారీ చేస్తారని అన్నారు. శనివారం సంతబొమ్మాలి మండలం బోరుభద్ర సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కేశబిలాటకర్, టెక్కలి నియోజకవర్గం వైకాపా పార్టీ సమన్వయకర్త, టెక్కలి జడ్పిటిసి దువ్వాడ వాణి శ్రీనివాస్ లు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న సురక్ష కార్యక్రమం ఈనెల 27 వరకు విడతల వారీగా జరుగుతుందని, ప్రజలందరికీ మేలు చేసే కార్యక్రమంలో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు అందుబాటులోనే ఉన్న గ్రామ సచివాలయాల్లో ఉచితంగా అన్ని రకాల ధ్రువపత్రాలు జారీ చేయబడతాయని అన్నారు. ఇందులో భాగంగా 11 రకాల ధ్రుపత్రాలు ఉచితంగా జారీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రజలందరూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 40 మందికి అర్హులైన వారికి బోరుభద్ర గ్రామ సచివాలయం ద్వారా వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం టెక్కలి నియోజకవర్గం వైకాపా పార్టీ సమన్వయకర్త దువ్వాడ వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సులభతరమైన, అత్యంత చేరువుగా ఉన్న సచివాలయంలో ఉచిత ధ్రువపత్రాలు జారీ చేయడం భారతదేశంలో నే మొదటి కార్యక్రమం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోనే జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ కేశబిలాటకార్ ను స్థానిక సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, వైకాపా నాయకులు ముద్దపు రమణమూర్తి, ముద్దపు ఆనందరావు, పొందూరు చలపతిరావు లు ఘనంగా దుస్సాలులతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ రెడ్డి, జిల్లా మత్స్యక డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ చైర్మన కిల్లి జగన్నాయకులు (గోవిందరావు), టెక్కలి నియోజకవర్గ జె ఎస్ సి చైర్మన్ మోడీ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపిపి ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, సంతబొమ్మాలి తాసిల్దార్ జై చలమయ్య, ఎంపీడీవో సిహెచ్ ప్రేమలీల, ఈవోఆర్డి హనుమంతు, శశిభూషణరావు, పంచాయతీ కార్యదర్శి వినోద్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు జారీ...

కొత్తూరులో : ప్రభుత్వం కొత్తగా పెట్టిన కార్యక్రమం జగనన్న సురక్షా మండలం. పొరపురం గ్రామంలో జరిగింది. ఎంపీపీ ,వైస్ ఎంపీపీలు సవర సావిత్రి, లోతుగెడ్డ తులసి వరప్రసాద్‌రావులు అవసరం ఉన్నవాళ్లకు వివిధ దృవీకరణ పత్రాలను అందజేశారు. వివిధ ప్రభుత్వ పథకాలకు, విద్య, ఉద్యోగ అవసరాలకు కావలసిన ధ్రువీకరణ పత్రాలను తమ గ్రామంలోకి అధికారులు వచ్చి లబ్దిదారులకు అందివ్వడం ఈ జగనన్న సురక్షా లక్ష్యం అని ఈసందర్భంగా మాట్లాడిన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల రత్నాలమ్మ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు ప్రశాంత్, ఎంపీడీఓ పావని, పలువురు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ప్రజలకు వరం : ఎమ్మెల్సీ నర్తు

కవిటిలో : జగనన్న సురక్ష పథకం ప్రజలకు వైసీపీ పార్టీ అందజేసిన వరం లాంటిదని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైయస్సార్సీపి ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కవిటి సచివాలయం1 వద్ద ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. రాజపురం సచివాలయం వద్ద తహసిల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు 345 మందికి వైఎస్ఆర్సిపి ఇచ్ఛాపురం నియోజకవర్గం సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతులమీదుగా అర్హులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ రామారావు, సమన్వయకర్త సాయిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముఖ్యమైన కార్యక్రమానికి శ్రీకారం చిట్టిందని జగనన్నకు చెబుదాంకు కొనసాగింపుగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటుగా అర్హులైనా పథకాలు రానివారి కోసం జగనన్న సురక్షకు శ్రీకారం చుట్టిందని అన్నారు.జులై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించబడుతున్నాయని ఈ సందర్భంగా కవిటిలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సేవల్ని ఎలాంటి సర్వీస్ ఛార్జీలు లేకుండా ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,స్థానిక సర్పంచ్లు పూడి లక్ష్మణరావు,సనపల జానకిరావు,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ,ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం,ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు పులకల శ్రీరాములు,భద్రి ప్రకాష్ ,జయప్రకాష్ నారాయణ,రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ డి లోకేష్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రరావు, ఈఓపిఆర్డి శివాజీ పాణిగ్రహి, ఈవో వీరభద్ర స్వామి, పంచాయతీ కార్యదర్శి చందు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో : జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు

అత్యంత అవసరమైన జననమరణ, మ్యుటేషన్. వంటి 11 రకాల ధృవపత్రాలను అందించడం జరుగుతుందని తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో హరిహరరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు అన్నారు. మండలం అచ్చిపోలవలస, బాణాం గ్రామాలలో సర్పంచ్లు పైడి చంద్రమణి, రాంబాబు ల ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కె. రమణమూర్తి. వడంఅన సూరపునాయుడు. పి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మిగిలిన అర్హులకు లబ్ధి...

హిరమండలంలో : ప్రజలు వినతులను సంతృప్తి స్థాయిలో పరిష్కారం చేయడం ఏ ఒక్కరూ మిగిలిపోకుండా అర్హులైన అందరికి వివిధ పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చే లక్ష్యం తో జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి అనుబంధం గా చేపట్టిన కార్యక్రమం జగనన్న సురక్ష అని దీని ద్వారా మిగిలిన అర్హులకు న్యాయం జరుగుతుందని వైస్సార్సీపీ నాయకులు ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు మాస్టర్, మండల జె ఎస్ సి కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, మండలవైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ లు అన్నారు. శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తొలిరోజు మండలం లోని కొండ రాగోలు, గులు మూరు సచివాలయల్లో మండలస్థాయి అధికారులు ఎంపీడీఓ బి శైలజ, తహసీల్దార్ బి మురళి మోహన్లు రెండు టీమ్ లు గా ఏర్పడి నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కు అందాల్సిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం లో భాగంగా నిర్వహించే ప్రత్యేక క్యాంపులకు సంబంధించి 11 రకాల ప్రధాన ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండా జగన్ ప్రభుత్వం అందజేస్తున్న దని వైస్సార్సీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ పి ఆర్డీ ఎస్ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్నారావు, సర్పంచ్ ఎం చిన్నయ్య, సచివాలయ కన్వీనర్ లు, గృహ శారదులు, సచివాలయ అధికారులు, ప్రజలు వైస్సార్సీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.